క్లుప్తంగా

ఆర్టీసీ బస్టాండ్‌లో స్వీట్ల పంపిణీ

మిర్యాలగూడ టౌన్ : కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో పాటు మిర్యాలగూడ అసెంబ్లీ నుంచి బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) భారీ మెజార్టీ సాధించడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఆర్టీసీ టీఎంయూ జిల్లా రీజినల్ సెక్రటరీ గోపగాని శ్రీనివాస్, ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ కడియం రమేష్‌ల ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు. ఈ స్వీట్లను ఆర్టీసీ కార్మికులకు కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, గంధం రామకృష్ణ, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు సర్పంచ్ శ్రీనివాస్, ఉట్లపల్లి సర్పంచ్ శ్రీనివాస్, మొబైల్ శ్రీనివాస్, శివ, ఆర్టీసీ యూనియన్ నాయకులు ఎక్బాల్‌తో పాటు పలువురు నాయకులు ఉన్నారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రాధాన్యం ఇవ్వాలి



మాట్లాడుతున్న పెరిక కరణ్‌జయరాజ్

నల్లగొండ టూటౌన్ : కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రాధాన్యత కల్పించాలని ప్రజాసంఘాల జాక్ చైర్మన్ పెరిక కరణ్‌జయరాజ్ కోరారు. సోమవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రివర్గంలో వేముల వీరేశం, మందుల సామేలు, బీర్ల అయిలయ్య యాదవ్‌లకు చోటు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకుడు పెరిక వెంకటేశ్వర్లు, మాల మహానాడు నాయకుడు గోలి సైదులు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి వడ్డెబోయిన సైదులు, ఎమ్మార్పీఎస్ నాయకుడు కందుల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రుద్రాభిషేకం



రుద్రాభిషేకంలో పాల్గొన్న భక్తులు

రామగిరి(నల్లగొండ): కార్తీక సోమవారం సందర్భంగా నల్లగొండ పట్టణంలోని గొల్లగూడ క్రాంతినగర్‌లో గల శివ పంచాయతన రామలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక రుద్రాభిషేకం దీపోత్సవం అన్నదాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రాజాలింగయ్య, అల్లి సుభాష్, సాయి శ్రీ, కోట నాగరాజు, రంగయ్య, కర్నాటి విజయ్‌కుమార్, మెట్టు సతీష్, పొగాకు నాగరాజు, సుదర్శన్‌రెడ్డి, కర్ణ, సునిత, శ్రీదేవి, నిత్యశ్రీ పాల్గొన్నారు.


రోశయ్యకు నివాళి



రోశయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వాసవీ, వనితా క్లబ్‌ల సభ్యులు

నేరేడుచర్ల : పట్టణంలో సోమవారం వాసవీ, వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో మాజీ సీఎం రోశయ్య వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి క్లబ్ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వాసవీ, వనితా క్లబ్‌ల అధ్యక్షులు కొత్త లక్ష్మణ్, వీరవల్లి శ్రీలత, సభ్యులు అరుణకుమారి, శ్రీనివాస్‌రావు, నటరాజ్, గోపాలకృష్ణ, పరమేశం, పుల్లయ్య, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు ఉన్నారు.

ఘనంగా కార్తీకమాస సామూహిక వ్రతం



నేరేడుచర్ల శివాలయంలో వ్రత పూజలో పాల్గొన్న భక్తులు

నేరేడుచర్ల : కార్తీక మాసం సందర్భంగా పట్టణంలోని శివాలయంలో భక్తులు సోమవారం సామూహిక వ్రతం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు ఉగ్రదండి శివప్రసాద్‌శర్మ ఆధ్వర్యంలో ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలను చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరుల పాల్గొన్నారు.

అధ్వానంగా ఆర్‌అండ్‌బీ రోడ్లు

- గుర్రంపోడు మండలంలో భారీగా దెబ్బతిన్న రహదారులు
- టెండర్లు పిలిచినా ముందుకు రాని కాంట్రాక్టర్లు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు



గుర్రంపోడు మండలం కట్టవారిగూడెం స్టేజీ వద్ద అధ్వానంగా ఉన్న రహదారి

గుర్రంపోడు : మండంలో ఆర్‌అండ్‌బీ, పంచాయతీ రాజ్ శాఖల పరిధిలోని రోడ్లు గుంతలు పడి అధ్వానంగా తయారయ్యాయి. ఏళ్ల తరబడి మరమ్మతులు నోచుకోక రహదారులు ప్రమాదకరంగా మారాయి. నిధులు మంజూరైన టెండర్లు పిలవక కొన్ని చోట్ల. టెండర్లు పిలిచినా ఎవరూ ముందుకు రాకపోవడంతో రోడ్లు మరమ్మతులకు చేపట్టకపోవడంతో అధ్వానంగా తయారయ్యాయి.

గుంతలమయంగా నల్లగొండ – దేవరకొండ రోడ్డు

గుర్రంపోడు మండలంలో ఆర్‌అండ్‌బీ శాఖ పరిధిలో 26 కిలోమీటర్ల నల్లగొండ –దేవరకొండ ప్రధాన రహదారి అడుగడుగునా గుంతలమయంగా మారింది. మహబూబ్‌నగర్ –నల్లగొండలకు కలిపే ఈ రహదారిని నాలుగులేన్లుగా విస్తరించాలనే ప్రతిపాదనకు మోక్షం లభించడం లేదు. తాత్కాలిక మరమ్మతులు కూడా లేకపోవడంతో దారుణంగా దెబ్బతిన్నది. మండల పరిధిలో 57కిలో మీటర్ల ఆర్‌అండ్‌బీ శాఖ రహదారులు కొన్ని టెండర్ల దశలో, మరికొన్ని మంజూరు ఎస్టిమేషన్ల దశలోనే ఉన్నాయి.

ఎనిమిది సార్లు టెండర్లు పిలిచినా..

నల్గొండ – దేవరకొండ ప్రధాన రహదారిపై గుర్రంపోడు నుంచి పాల్వాయి వరకు రూ.6.30 కోట్లతో ఎనిమిది సార్లు టెండర్లు పిలిచినా కాంట్రాక్టరు ముందుకురాలేదు. పెరిగిన ధరలకు అనుగుణంగా అంచనాలు లేవని, గతంలో చేసిన పనులకే బిల్లులు రాక పనులు చేసేందుకు కంట్రాక్టర్లు ముందుకురావడం లేదని తెలుస్తుంది. గుర్రంపోడు నుంచి ముక్కాముల వరకు 13కిలోమీటర్ల దూరం బీటీ రెన్యూవల్‌కు రూ.2.43కోట్లతో ఆరు సార్లు టెండర్లు పిలిచినా ఒక్క టెండరు కూడా నమోదు కాలేదు.గుర్రంపోడు – మల్రిగూడెం రోడ్‌లో మండలకేంద్రం నుంచి నాంపల్లి రోడ్డులో రెండు కిలోమీటర్ల దూరం ఇరువైపులా మురికి కాల్వల నిర్మాణానికి రూ.1.73 కోట్లతో ప్రతిపాదనలు పంపినా నిధుల మంజూరు లభించలేదు. గుర్రంపోడు– చండూరుల మధ్య కస్తాల వరకు పది కిలోమీటర్ల బీటీ రోడ్డుకు రూ.2కోట్లతో టెండర్లు పూర్తయినా కంట్రాక్టరు ఎడాది కాలంగా పనులు ప్రారంభించనే లేదు.

బీఆర్ఎస్ నాయకులు నిత్యం ప్రజల్లో ఉండాలి

- మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ : బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోనూ ఉంటూ వారికి అండగా నిలవాలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు సూచించారు. సోమవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పదేళ్ల పాటు అధికారంలో ఉండి అన్నివర్గాలకు సంక్షేమ పథకాలు అందించామని, నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత చేసే అభివృద్ధిపై దృష్టి సారించి వారి వైఫల్యాలను ఎండగట్టాలన్నారు. ఓటిమితో కుంగిపోకుండా ముందుకు సాగాలన్నారు. ధైర్యంగా ఉండాలని కార్యకర్తలకు సూచించారు. అలాగే కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ది శ్రీనివాస్‌గౌడ్, నల్లమోతు సిద్ధార్థ, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్లకు గడువు పెంపు

వేములపల్లి : తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీలో టెన్త్, ఇంటర్ అడ్మిషన్ల గడవును ఈనెల 11వరకు మరోసారి పొడిగించినట్లు రావులపెంట జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు, ఓపెన్ స్కూల్ సొసైటీ కోఆర్డినేటర్ భూక్యా లక్ష్మణ్‌నాయక్, సహాయ కోఆర్డినేటర్ నల్లమేకల వెంకయ్యలు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. చదువు మధ్యలో మానేసిన వారు పదో తరగతికి దరఖాస్తు చేసుకోవచ్చని, పదో తరగతి పాసైన వారు ఇంటర్‌ను ఒక్క సంవత్సరంలో పూర్తి చేసుకునే అవకాశం ఉందన్నారు. పదో తరగతిలో అడ్మిషన్ కోసం రికార్డ్ షీట్, ఆధార్, కుల ధ్రువీకరణపత్రం, ఫొటో, ఇంటర్‌లో అడ్మిషన్ల కోసం పదో తరగతి టీసీ, పదో తరగతి మెమో, కులధ్రువీకరణ పత్రం, ఆధార్‌కార్డు, ఫొటోతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 9951190467 లను సంప్రదించాలన్నారు.

కాంగ్రెస్‌కు అండగా మహిళలు, యువత

హాలియా : కాంగ్రెస్ గెలుపులో మహిళలు, యువత కీలకపాత్ర పోషించినట్లు తెలుస్తోంది. మహిళలు, కొత్త ఓటర్లు, నిరుద్యోగ యువకులు దాదాపు హస్తానికి అండగా నిలిచినట్లు తెలుస్తుంది. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ఓటర్లలో సగం మందికిపైగా మహిళలు, యువకులు ఉండడం విశేషం. నియోజకవర్గంలో మొత్తం 233412 మంది ఓటర్లుండగా వారిలో 18 ఏళ్ల నుంచి 39 ఏళ్ల ఓటర్లు 1,47,870 మంది మహిళలు, యువ ఓటర్లు ఉన్నారు. సాగర్ నియోజకవర్గ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి ఎమ్మెల్యేగా విజయం సాధించడానికి కీలకపాత్ర పోషించినట్లు తెలుస్తుంది.

వెంటాడిన నిరుద్యోగ సమస్య

అధికార బీఆర్ఎస్ పార్టీని నిరుద్యోగ సమస్య వెంటాడినట్లు తెలుస్తోంది. పోటీ పరీక్షల నోటిఫికేషన్లు ప్రకటించకపోవడం, పేపర్ లీకులు, తర్వాత రద్దు చేయడం వంటి ఘటనలు జరిగాయి. ఈ నేపథ్యంలో కొత్త ఓటర్లు, నిరుద్యోగ యువకులు ఈ సారి కాంగ్రెస్ వైపు మొగ్గు చూపినట్లు స్పష్టమవుతోంది. ఏదేమైనా కాంగ్రెస్ అభ్యర్థి విజయంలో యువత ఓట్లు కీలకంగా మారాయనే భావన వ్యక్తమవుతోంది.

ప్రతీ కార్యకర్తకు సముచిత స్థానం దక్కుతుంది



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

త్రిపురారం : కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా గ్రామ స్థాయిలో పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు పార్టీలో సముచిత స్థానం దక్కుతుంది త్రిపురారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముడిమళ్ల బుచ్చిరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించిన ప్రతి ఓటరుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధనావత్ భాస్కర్‌నాయక్, ఎంపీపీ గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ అవిరెండ్ల మట్టయ్య, ఎంపీటీసీ రాము, కసిరెడ్డి నరేష్, బిట్టు రవి కుమార్, ఆలంపల్లి జానయ్య, పీబీ రవి, అనుముల వెంకట్ రెడ్డి, అనుముల నర్సి రెడ్డి, అనంత రెడ్డి, సలికంటి బాలకృష్ణ, సింగం వెంకట్వేర్లు, సైదులు పాల్గొన్నారు.

మొదటి రౌండ్ నుంచి కాంగ్రెస్ ఆధిక్యం

హాలియా : నాగార్జునసాగర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రతీ రౌండ్‌లోనూ పై చేయి సాధించింది. కాంగ్రెస్ అభ్యర్థి జైవీర్‌రెడ్డికి 1,18,566 ఓట్లు రాగా, సమీప బీఆర్ఎస్ అభ్యర్థి నోముల భగత్‌కు 63,521 ఓట్లు వచ్చాయి. దీంతో జైవీర్‌రెడ్డికి 56,310ఓట్ల మెజార్టీ లభించింది. మొదటి రౌండ్‌లో కాంగ్రెస్‌కు 6051 ఓట్లు రాగా, బీఆర్ఎస్‌కు 3124 ఓట్లు వచ్చాయి. దీంతో కాంగ్రెస్‌కు 2927 మెజార్టీ లభించింది. రెండో రౌండ్‌లో కాంగ్రెస్‌కు 4692, బీఆర్ఎస్‌కు 2969 ఓట్లు రాగా, కాంగ్రెస్‌కు 1723అధిక్యత లభించింది. మూడో రౌండ్‌లో కాంగ్రెస్‌కు 5118, బీఆర్ఎస్‌కు 3167ఓట్లు రాగా, కాంగ్రెస్‌కు 1951 ఓట్ల మెజార్టీ దక్కింది. నాలుగో రౌండ్‌లో కాంగ్రెస్‌కు 5506, బీఆర్ఎస్‌కు 2911 ఓట్లు రాగా, కాంగ్రెస్‌కు 2595 ఓట్లతో పై చేయి సాధించింది. ఐదో రౌండ్‌లో కాంగ్రెస్‌కు 551, బీఆర్ఎస్‌కు 3064ఓట్లు రాగా బీఆర్ఎస్ ఈ రౌండ్‌లో 2449 అధిక్యత లభించింది. ఆరో రౌండ్‌లో కాంగ్రెస్‌కు 653, బీఆర్ఎస్‌కు 3722 ఓట్లు రాగా ఈ రౌండ్‌లోనూ బీఆర్ఎస్ 2805 అధిక్యత సాధించింది. ఏడో రౌండ్‌లో కాంగ్రెస్‌కు 5638, బీఆర్ఎస్‌కు 3012 ఓట్లు రాగా కాంగ్రెస్‌కు 2626 ఓట్ల మెజార్టీ వచ్చింది. ఎనిమిదో రౌండ్‌లో కాంగ్రెస్‌కు 5334, బీఆర్ఎస్‌కు 2004ఓట్లు రాఆ కాంగ్రెస్‌కు 3330 ఓట్ల మెజార్టీ లభించింది. తొమ్మిదో రౌండ్‌లో కాంగ్రెస్‌కు 6078, బీఆర్ఎస్‌కు 3114 ఓట్లు రాగా కాంగ్రెస్‌కు 2964 ఓట్ల మెజార్టీ దక్కింది. పదో రౌండ్‌లో కాంగ్రెస్‌కు 6089, బీఆర్ఎస్‌కు 2557 ఓట్లు రాగా కాంగ్రెస్ 3532 ఓట్ల అధిక్యత సాధించింది. 11రౌండ్‌లో కాంగ్రెస్‌కు 5634, బీఆర్ఎస్‌కు 3328 పోలైవ్వగా కాంగ్రెస్ 2306 ఓట్ల ఆధిక్యత సాధించింది. 12 రౌండ్‌లో కాంగ్రెస్‌కు 7450, బీఆర్ఎస్‌కు 2883 ఓట్లు పొందగా కాంగ్రెస్ 4567 మెజార్టీ సాధించింది. 13 రౌండ్‌లో కాంగ్రెస్‌కు 5096, బీఆర్ఎస్‌కు 2853 ఓట్లురాగా, కాంగ్రెస్‌కు 2243 ఓట్ల మెజార్టీ వచ్చింది. 14 రౌండ్‌లో కాంగ్రెస్‌కు 4817, బీఆర్ఎస్‌కు 2924 ఓట్లు రాగా కాంగ్రెస్ 1893 ఓట్ల మెజార్టీ సాధించింది. 15 రౌండ్‌లో కాంగ్రెస్ 6256, బీఆర్ఎస్ 3175 ఓట్లు సాధించింది. దీంతో కాంగ్రెస్‌కు 3081 ఓట్ల మెజార్టీ దక్కింది. 16 రౌండ్‌లో కాంగ్రెస్‌కు 4198, బీఆర్ఎస్‌కు 2930 ఓట్లు రాగా కాంగ్రెస్ 1268ఓట్ల మెజార్టీ పొందింది. 17 రౌండ్‌లో కాంగ్రెస్ 5574, బీఆర్ఎస్ 2679 ఓట్లు రాగా కాంగ్రెస్‌కు 2895 ఓట్లు దక్కాయి. 18 రౌండ్‌లో కాంగ్రెస్‌కు 4870, బీఆర్ఎస్‌కు 2522 ఓట్లు రాగా కాంగ్రెస్‌కు 2348 ఓట్లు మెజార్టీ సాధించింది. 19 రౌండ్‌లో కాంగ్రెస్‌కు 5348, బీఆర్ఎస్ 3675 ఓట్లు సాధించగా కాంగ్రెస్ 1673 మెజార్టీ సాధించింది. 20 రౌండ్‌లో కాంగ్రెస్ 5329, బీఆర్ఎస్‌కు 2514 ఓట్లు రాగా కాంగ్రెస్ 2815 ఓట్ల మెజార్టీ సాధించింది. 21 రౌండ్‌లో కాంగ్రెస్ 5445, బీఆర్ఎస్ 3268, కాంగ్రెస్ 2177 ఓట్ల మెజార్టీ సాధించింది. 22 రౌండ్‌లో కాంగ్రెస్‌కు 1997, బీఆర్ఎస్‌కు 1126 కాంగ్రెస్‌కు 871 ఓట్ల మెజార్టీ సాధించింది.

పోస్టల్ బ్యాలెట్‌లోనూ కాంగ్రెస్‌దే పైచేయి

హాలియా : నాగార్జునసాగర్ అసెంబ్లీ ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్లు కాంగ్రెస్ పార్టీకే అధికంగా పడ్డాయి. సాగర్ నియోజకవర్గంలో 1975 పోస్టల్ బ్యాలెట్లు ఉండగా కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డికి 1265, బీఆర్ఎస్ అభ్యర్థి నోముల భగత్‌కు 461, బీజేపీ అభ్యర్థి కంకణాల నివేదితా రెడ్డికి 66 పోస్టల్ బ్యాలెట్లు పడ్డాయి. ఈ పోస్టల్ బ్యాలెట్ ఓట్లలో బీఆర్ఎస్ అభ్యర్థి నోముల భగత్‌పై కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జయవీర్‌రెడ్డి 804 ఓట్ల ఆధిక్యత సాధించారు.

కాంగ్రెస్ పాలనలో బలహీన వర్గాలు అభివృద్ధి

వేములపల్లి : కాంగ్రెస్ పాలనలో బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీపీ పుట్టల సునీత అన్నారు. సోమవారం ఎంపీపీ మండల కేంద్రంలో నిర్వహించి మాట్లాడారు. బీఎల్ఆర్ గెలుపుతో మిర్యాలగూడ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. బీఆర్ఎస్ పాలనలో నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. బీఎల్ఆర్ గెలుపునకు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతోపాటు నియోజకవర్గ ప్రజలకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకుల మాతంగి చంటి, దైద గిరి, పుట్టల గురవయ్య పాల్గొన్నారు.

ప్రతి రౌండ్‌లోనూ కాంగ్రెస్‌దే హవా

దేవరకొండ : దేవరకొండ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో మొదటి రౌండ్ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నేనావత్ బాలునాయక్ ఆధిక్యత ప్రదర్శిస్తూ వచ్చారు. మొదటి రౌండ్‌లో కాంగ్రెస్ పార్టీకి 5,963 ఓట్లు పోలు కాగా బీఆర్ఎస్ అభ్యర్థికి 3,836 ఓట్లు పోలవ్వడంతో కాంగ్రెస్ 2127 ఆధిక్యాన్ని ప్రదర్శించింది. రెండో రౌండ్‌లో కాంగ్రెసకు 5374, బీఆర్ఎస్‌కు 4083 ఓట్లు రాగా కాంగ్రెస్‌కు 1291 అధిక్యత సాధించింది. మూడో రౌండ్‌లో కాంగ్రెస్‌కు 5047, బీఆర్ఎస్‌కు 3886 ఓట్లు రావడంతో కాంగ్రెస్ 1161 ఓట్ల ఆధిక్యతను నిలుపుకుంది. 4వ రౌండ్‌లో కాంగ్రెస్ పార్టీకి 4480 ఓట్లు రాగా బీఆర్ఎస్‌కు 3729 ఓట్లు వచ్చాయి. దీంతో ఈ రౌండ్‌లో 751 ఓట్ల ఆధిక్యం వచ్చింది. అలాగే 5వ రౌండ్‌లో కాంగ్రెస్ పార్టీకి 5800 ఓట్లు, బిఆర్ఎస్‌కు 4531 ఓట్లు పోలవ్వడంతో మరోసారి కాంగ్రెస్ 1269 ఓట్ల ఆధిక్యం పొందింది. 6వ రౌండ్‌లో కాంగ్రెస్‌కు 6370, బిఆర్ఎస్‌కు 3759 ఓట్లు పోలు కాగా కాంగ్రెస్ 2611 ఓట్ల ఆధిక్యత సాధించింది. 7వ రౌండ్‌లో కాంగ్రెస్ పార్టీకి 5147, బిఆర్ఎస్‌కు 4635 ఓట్లు పోలు కాగా 512 ఓట్ల ఆధిక్యత.8వ రౌండ్‌లో కాంగ్రెస్‌కు 4897ఓట్లు పోలవ్వగా బిఆర్ఎస్‌కు 3279ఓట్లు పోలయ్యాయి.ఈ రౌండ్‌లో కాంగ్రెస్ 1618ఓట్ల మెజార్టీ సాధించింది.9వ రౌండ్‌లో కాంగ్రెస్ పార్టీ 5196 ఓట్లు సాధించగా బిఆర్ఎస్ పార్టీకి 3822కోట్లు పోల్ కావడంతో కాంగ్రెస్ పార్టీ 1374ఓట్ల ఆధిక్యత ప్రదర్శించింది.10వ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి 5653ఓట్లు పోలవ్వగా బిఆర్ఎస్ అభ్యర్థికి4407ఓట్లు పోలయ్యాయి.ఈ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి 1246ఓట్ల ఆధిక్యత సాధించారు.11వ రౌండ్‌లో 5271ఓట్లు సాధించగా బిఆర్ఎస్ 3761 ఓట్లు పోలయ్యాయి.కాగా ఈ రౌండ్‌లో 1510 ఓట్ల ఆధిక్యంలో కాంగ్రెస్ నిలిచింది.12వ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి 4357 ఓట్లు సాధించగా బిఆర్ఎస్ 3234 ఓట్లు సాధించింది. ఈ రౌండ్‌లో 1123 ఓట్ల ఆధిక్యాన్ని కాంగ్రెస్ ప్రదర్శించింది. 13వ రౌండ్‌లో కాంగ్రెస్ పార్టీ 4549, బిఆర్ఎస్ 3748 ఓట్లు సాధించగా కాంగ్రెస్ 801 ఓట్లతో ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. 14వ రౌండ్‌లో 4774 ఓట్లు కాంగ్రెస్ అభ్యర్థి పొందగా 3644 ఓట్లు బిఆర్ఎస్అభ్యర్థి పొందారు. ఈ రౌండ్‌లో కాంగ్రెస్ 1130 ఓట్ల లీడ్ ఇచ్చింది. 15వ రౌండ్‌కు వచ్చే సరిగికి 4879 కాంగ్రెస్, 3669 బిఆర్ఎస్ ఓట్లు సాధించగా కాంగ్రెస్ 1210 ఓట్ల ఆధిక్యాన్ని పొందింది. 16వ రౌండ్‌లో 5040 ఓట్లు కాంగ్రెస్ అభ్యర్థి పొందగా 3441 ఓట్లు బిఆర్ఎస్ అభ్యర్థికి దక్కాయి. ఈ రౌండ్‌లో 1599 ఓట్ల ఆధిక్యాన్ని కాంగ్రెస్ సాధించింది. 17వ రౌండ్‌లో 4829 ఓట్లు కాంగ్రెస్ సాధించగా 3416 ఓట్లను బిఆర్ఎస్ సాధించింది. ఈ రౌండ్‌లో 1413 ఓట్లను కాంగ్రెస్ లీడ్ పొందింది. 18వ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి 3378 ఓట్లు రాగా, బిఆర్ఎస్ అభ్యర్థికి 2090 ఓట్లు వచ్చాయి. ఈ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి 1288 ఓట్లు ఆధిక్యత ప్రదర్శించారు. 19వ రౌండ్‌లో 5155 ఓట్లు కాంగ్రెస్ రాగా 3640 ఓట్లు బిఆర్ఎస్‌కు వచ్చాయి. ఈ రౌండ్‌లో కాంగ్రెస్ 1515 ఓట్ల ఆధిక్యాన్ని చూపింది. 20వ రౌండ్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 4883 ఓట్లు పొందగా బిఆర్ఎస్ అభ్యర్థికి 3785 ఓట్లు పోలయ్యాయి. ఈ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి 1098 ఓట్ల లీడ్ కనబర్చింది. 21వ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి 4462 ఓట్లు సాధించగా బిఆర్ఎస్ అభ్యర్థికి 3251 ఓట్లు పోలయ్యాయి. ఈ రౌండ్‌లో 1211 ఓట్లు మెజార్టీని కాంగ్రెస్ పొందింది. 22వ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి 4159 ఓట్లు పోలవ్వగా బిఆర్ఎస్ అభ్యర్థికి 2843 ఓట్లు పోలయ్యాయి. కాంగ్రెస్ 1316 ఓట్ల లీడ్ ఇచ్చింది. చివరి రౌండ్ అయిన 23వ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి 773, బీఆర్ఎస్‌కు 526 ఓట్లు పోలయ్యాయి. ఈ రౌండ్‌లోనూ కాంగ్రెస్ 247 ఓట్ల లీడ్ కనబర్చింది.

కాంగ్రెస్ నాయకుల పూజలు



పూజలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

డిండి : అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో దేవరకొండ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలూనాయక్ అత్యధిక మెజార్టీతో గెలుపొందడంపై సోమవారం సీపీఐ ఆ పార్టీ నాయకులు డిండి ప్రాజెక్టు సమీపంలోని కట్ట మైసమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం 101 కొబ్బరి కాయలు కొట్టి తమ మొక్కులను చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొంతినేని వెంకటేశ్వరరావు, సీపీఐ జిల్లా నాయకుడు తూం బుచ్చిరెడ్డి మాట్లాడుతూ బాలునాయక్ గెలుపునకు కృషి చేసిన వారందరికీ మిత్రపక్షం తరపున వారు కృతజ్ఞతలు తెలిపారు. మొక్కులు చెల్లించిన వారిలో పోల వెంకటేష్, గడ్డమీది సాయి, నూకం వెంకటేష్, బొల్లే శైలేష్, చింతపల్లి నరేష్, పున్న దినేష్, పోశాలు, లక్ష్మణ్, మల్లేష్, ఉమర్, ఖరీం, రాజేందర్‌రెడ్డి, కృష్ణ పాల్గొన్నారు.

మాలధారులకు అన్నదానం



దాతలను సన్మానిస్తున్న అయ్యప్ప మాలధారులు

కొండమల్లేపల్లి : అయ్యప్ప మాలధారులకు సోమవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రమౌళీశ్వరస్వామి దేవాలయంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వామి చిట్టెడి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాత దంపతులు ఆమనగంటి రాజశేఖర్, హేమలత దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలాదారులు పల్లా వెంకట్‌రెడ్డి, లింగస్వామి, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శివాలయానికి పోటెత్తిన భక్తులు



భక్తులతో కిటకిటలాడుతున్న శివాలయం

మిర్యాలగూడ టౌన్ : కార్తీక మాసం పర్వదినంలో భాగంగా మూడో సోమవారం పట్టణంలోని శివాలయానికి భక్తుల తాకిడి మరింత పెరిగింది. మహిళలు తెల్లవారు జాము నుంచి ఆలయానికి తరలివచ్చి దీపాలను వెలగించారు. అనంతరం శివాలయంలో ఆలయ ప్రధాన అర్చకుల వేదయంత్రోత్సవాలతో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అదే విధంగా కార్తీక మాసం మూడో శనివారం కావడంతో అయ్యప్ప, శివ భక్తులు ప్రత్యేక పూజలను నిర్వహించి మాలాధరణను చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అనంతరం తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

బస్టాండ్‌లో ప్రయాణికుల రద్దీ

మిర్యాలగూడ టౌన్ : కార్తీక మాసం పర్వదినం, ఓట్ల పండుగ ముగియడంతో వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన ప్రజలతో ఆర్టీసీ బస్టాండ్‌లో సోమవారం రద్దీగా ఉంది. ప్రయాణీకులు ప్రధానంగా దేవరకొండ, నల్లగొండ, హాలియా, విజయవాడ, నల్లగొండ, కోదాడ, సూర్యాపేట తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు బస్సుల కోసం నిరీక్షించారు. దీంతో బస్సులు అడపదడప నడుస్తుండటంతో స్థానిక ఆర్టీసీ డీఎం బొల్లెద్దు పాల్ పర్యవేక్షణలో ప్రయాణీకులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా చూడాలి, . పెద్ద ఎత్తున గంటల తరబడిన నిలబడటంతో బస్టాండ్ కిటకిటలాడింది.



రద్దీగా ఉన్న ఆర్టీసీ బస్టాండ్

దేవరకొండ అభివృద్ధికి కృషిచేయాలి



మాట్లాడుతున్న కేతావత్ లాలునాయక్

దేవరకొండ : అసెంబ్లీ ఫలితాల్లో గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి బాలునాయక్ దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు కేతావత్ లాలునాయక్ కోరారు. సోమవారం దేవరకొండ పట్టణ కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేవరకొండను జిల్లాగా ఏర్పాటు చేసేందుకు బీజేపీ తరపున తనవంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. దేవరకొండలో బీజేపీ బలోపేతానికి కృషి చేసిన నాయకులు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు కర్నాటి సురేష్, నక్క వెంకటేశ్ యాదవ్, అంకూరి నర్సింహ, వనం జగదీశ్వర్, పులిజాల ఆదిత్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



మాట్లాడుతున్న ఎంపీపీ సరళహన్మంతరెడ్డి

మిర్యాలగూడ : మండలంలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు తనవంతుగా కృషి చేస్తానని ఎంపీపీ నూకల సరళహన్మంతరెడ్డి అన్నారు. సోమవారం మిర్యాలగూడ ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఆయా శాఖల అధికారులు తమ ఎజెండాను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జ్యోతిలక్ష్మీ, వైస్ ఎంపీపీ అమరావతి సైదులు, పీఏసీఎస్ చైర్మన్ రామకృష్ణ, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంపీఓ టీ.వీరారెడ్డి, ఏఈ సీహెచ్.ఆదినారాయణ, కరుణాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ మెజార్టీని బ్రేక్ చేసిన కోమటిరెడ్డి

- నల్లగొండ నియోజక వర్గానికి 17సార్లు ఎన్నికలు
- 1985లో ఎన్టీఆర్‌కు 31587ఓట్ల మెజార్టీ
- 2023లో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి 54,332 ఓట్ల మెజార్టీ

నల్లగొండ: నల్లగొండ ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ మెజార్టీని బ్రేక్ చేశారు. నియోజకవర్గం ఏర్పడిన నాటి నుంచి గెలుపొందిన ఎమ్మెల్యేల్లో 1985లో నల్లగొండ నుంచి పోటీ చేసిన ఎన్టీఆర్ 31587 ఓట్ల మెజార్టీ సాధించారు. ఆ తర్వాత ఇప్పటి వరకు గెలుపొందిన వారు ఎవరు కూడా ఆ మెజార్టీని దాటి రాలేదు. ప్రస్తుతం 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి.. ఎన్టీఆర్‌కు వచ్చిన మెజార్టీని బ్రేక్ చేస్తూ నియోజక వర్గంలో చరిత్ర సృష్టించారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి 54,332 ఓట్ల మెజార్టీ సాధించి నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీ సాధించిన ఎమ్మెల్యేగా నిలిచారు.

గెలిచిన సంవత్సరం	గెలిచిన అభ్యర్థి	పార్టీ	సమీప అభ్యర్థి	పార్టీ	ఆధిక్యం
2023	కె. వెంకట్‌రెడ్డి	కాంగ్రెస్	కె. భూపాల్‌రెడ్డి	బీఆర్ఎస్	54332
2018	కెభూపాల్‌రెడ్డి	టీఆర్ఎస్	కె. వెంకట్‌రెడ్డి	కాంగ్రెస్	23698
2014	కె. వెంకట్‌రెడ్డి	కాంగ్రెస్	కె. భూపాల్‌రెడ్డి ఇండిపెండెంట్		10000
2009	కె. వెంకట్‌రెడ్డి	కాంగ్రెస్	ఎన్. నర్సింహారెడి	సీపీఎం	8377
2004	కె. వెంకట్‌రెడ్డి	కాంగ్రెస్	జి. సుఖేందర్‌రెడ్డి	టీడీపీ	22738
1998	కె. వెంకట్‌రెడ్డి	కాంగ్రెస్	ఎన్. నర్సింహారెడి	సీపీఎం	4440
1994	ఎన్‌నర్సింహారెడ్డి	సీపీఎం	చకిలం శ్రీనివాసరావు	కాంగ్రెస్	29163
1989	ఎం. రఘుమారెడ్డి	టీడీపీ	గుత్తా మోహన్‌రెడ్డి	కాంగ్రెస్	3398
1985	జి.రుద్రమదేవి (ఉప ఎన్నిక)	టీడీపీ	జి. మోహన్‌రెడ్డి	కాంగ్రెస్	8489
1985	ఎన్టీ రామారావు	టీడీపీ	ఎం. రామచంద్రారెడ్డి	కాంగ్రెస్	31587
1983	గుత్తా మోహన్‌రెడ్డి	ఇండి	జి.రుద్రమదేవి	టీడీపీ	6639
1978	గుత్తా మోహన్‌రెడ్డి	కాంగ్రెస్	చకిలం శ్రీనివాసరావు	జనతా	4173
1972	చకిలం శ్రీనివాసరావు	కాంగ్రెస్	కేఏ. రెడ్డి	సీపీఎం	9672
1967	చకిలం శ్రీనివాసరావు	కాంగ్రెస్	బిపా ఎలమంద	సీపీఎం	6793
1962	బి. ధర్మభిక్షం	సీపీఐ	మహ్మద్ మరూఫ్	కాంగ్రెస్	9673
1957	వెంకటరెడ్డి	పీడీఎఫ్	కేఆర్ రెడ్డి	కాంగ్రెస్	4558
1952	కెరమాదేవి(బ్వి)	పీడీఎఫ్	వీఆర్ రావు	కాంగ్రెస్	19691
1952	లక్ష్మయ్య	పీడీఎఫ్	ఎం సాయిలు	కాంగ్రెస్	27269